# జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ఇబ్బందులు పెడుతున్నారనేది అవాస్తవం

## కథనాలను ముక్తకంఠంతో ఖండించిన టిజీ జేఏసీ వరంగల్ జిల్లా శాఖ




**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి వరంగల్ జిల్లా శాఖ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ పై పత్రికల్లో వచ్చిన కథనాల పై స్పందిస్తూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ జేఏసీ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ పెన్షనర్స్ జిల్లా నాయకులు, ఉద్యోగులు, మాట్లాడుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పై తేది 15 04 2026, 16 04 2026 తేదీల్లో పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు పూర్తిగా అవాస్తవమని, జిల్లా అధికారులను గాని తెలంగాణ గెజిటెడ్ అధికారులను గాని, ఎన్జీవో లను, జిల్లా యంత్రాంగాన్ని గాని జిల్లా కలెక్టర్ ఎలాంటి ఇబ్బందులకు గురి చేయ లేదని స్పష్టం చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అని నిబద్ధతతో నిత్యం ప్రజల్లోనే ఉంటూ జాతీయ స్థాయిలో వరంగల్ జిల్లాకు ఆమె తెచ్చిన గుర్తింపును చేస్తున్న సేవలను ఓర్వలేక కొంతమంది గిట్టని వారు కలెక్టర్ పై అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారని ఇది ఎంత మాత్రము మేం సహించబోమని వీటిని తెలంగాణ జేఏసీ వరంగల్ జిల్లా శాఖ తరపున ముక్త కంఠంతో ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం సాంబయ్య, టీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి రాం రెడ్డి, చైర్మన్ గజ్జల రామ్ కిషన్, విజయ సారధి డిటిఓ, డాక్టర్ బి. సాంబశివరావు డిఎంహెచ్వో, బి. రాజమణి డి డబ్ల్యూఓ, ఎ. పుష్పలత డిబిసిడిఓ, మహమ్మద్ అయూబ్ అలీ డిపిఆర్ఓ, టి రమేష్ డిఎండబ్ల్యుఓ, డాక్టర్ ఎం. బాలకృష్ణ జెడి డివిఏహెచ్ఓ, జేఏసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి గ్రామ, మండల స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ పథకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, మహిళలకు అందిస్తున్న సేవలపై జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ వివరించారు. ఇతర శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన కార్యక్రమాలను వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ దశల ప్రకారం ప్రతి వారం బిల్లులు సమయానికి చెల్లిస్తున్నామని చెప్పారు. ఎక్కడా బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, ఇందిరానగర్, గుంటూరుపల్లి గ్రామాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 100 శాతం ప్రగతి సాధించాయని అభినందించారు. మిగతా గ్రామాలు కూడా అదే విధంగా ముందుకు సాగాలని సూచించారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న చిన్న సమస్యలను సర్పంచులు పరిష్కరించాలని, పంచాయతీల ద్వారా సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో 100 శాతం విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అవసరమైతే ఖాళీ గదులు ఉన్న పాఠశాలలకు తరలించాలని అన్నారు. విలేజ్ న్యూట్రిషన్ డే సందర్భంగా గర్భిణీలు, చిన్నారులు, రక్తహీనత సమస్యలు, పోషకాహార లోపం వంటి అంశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం సిబ్బంది కృషితో జిల్లాలో టిబి కేసులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఎల్కతుర్తిని టిబి రహిత మండలంగా కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు దుస్తులను కలెక్టర్ పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుకినే సంతాజీ, సర్పంచ్ లావణ్య, జడ్పీ సీఈవో శేషాద్రి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, డీఈవో గిరిరాజ్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఏడీఏ ఆదిరెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, తహసీల్దార్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.